శుక్రవారం 11-10-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 490, పేజీలు: 5 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచేయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com



## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు నోటీసులు

వివరాలు 2లో



## టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ రిటర్మైంట్

వివరాలు 2లో




## ఏడాదికి రెండు కోట్ల మంది ప్రయాణం

వివరాలు 3లో




## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

వివరాలు 5లో

# నేలరాలిన జాతి రత్నం..

- కన్నుమూసిన టాటా సన్స్ రతన్ టాటా
- దాతృత్వంలో ఆయనకు ఎవరూ సాటిలేరు
- వ్యాపార ప్రపంచంలో ఆయనది చెరగని ముద్ర
- ప్రధాని మోడీ సహా ప్రముఖుల దిగ్భ్రాంతి



**ముందడుగు జాతీయం:**

ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ముంబైలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య చికిత్స తీసుకుంటున్న ఆయన బుధవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యల కారణంగా గత కొంత కాలంగా ఆయన వైద్య చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఈ లోకాన్ని వీడి వెళ్లిపోయారు.

రతన్ టాటా చనిపోయారంటూ పారిశ్రామికవేత్త హర్ష గోయెంకా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. 'గడియారం టిక్ చేయడం ఆగిపోయింది. టైటాన్ చనిపోయిది. రతన్ టాటా సమగ్రత, నైతిక నాయకత్వం, దాతృత్వానికి ఒక వెలుగు వెలిగారు, ఆయన వ్యాపార, వెలుపలి ప్రపంచంలో చెరగని ముద్ర వేశారు. ఆయన మన జ్ఞాపకాలలో ఎప్పటికీ ఎదుగుతాడు. ఆర్.ఐ.పి' అంటూ ప్రముఖ పారిశ్రామికవేత్త హర్ష గోయెంకా ట్విట్టర్ వేదికగా సంతాపం వ్యక్తం చేశారు.

### ప్రధాని మోడీ సహా ప్రముఖుల దిగ్భ్రాంతి

రతన్ టాటా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా జీ దూరదృష్టి గల వ్యాపార నాయకుడు, దయగల ఆత్మ, అసాధారణమైన మానవుడు. అతను భారతదేశంలోని పురాతన, అత్యంత ప్రతిష్టాత్మకమైన వ్యాపార సంస్థలకు స్థిరమైన నాయకత్వాన్ని అందించారు. అదే సమయంలో, అతని సహకారం బోర్డ్‌రూమ్‌కు మించినది. ఆయన వినయం, దయ, మన సమాజాన్ని మెరుగుపరచాలనే అచంచలమైన నిబద్ధతకు కృతజ్ఞతలు. చాలా మందికి ఆయన ఆప్తుడయ్యారు' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ తాను గుజరాత్ సీఎంగా ఉన్న సమయంలోనూ రతన్ టాటాను కలిసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు.

## ముగిసిన రతన్ టాటా అంత్యక్రియలు

### అధికార లాంఛనాలతో వీడ్కోలు

### అంత్యక్రియల్లో పాల్గొన్న అమిత్ షా



**ముందడుగు మహారాష్ట్ర:**

ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, మానవతావాది రతన్ టాటా అంత్యక్రియలు.. అధికార లాంఛనాలతో ముగిశాయి. ముంబై, వర్లీలోని శ్మశాన వాటికలో అత్యక్రియలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఈ అంత్యక్రియలను

మిగతా 2లో




## హరియాణా ఈవీఎంలపై అనుమానాలున్నాయ్

### ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

**ముందడుగు జాతీయం:**

ఇటీవల హరియాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల లెక్కింపు సందర్భంగా కొన్ని ఈవీఎంలలో వ్యత్యాసాలను గుర్తించాలని, వాటిపై దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అటువంటి ఈవీఎంలను సీల్ చేసి దర్యాప్తు సమయంలో వాటిని భద్రపరచాలని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం సమావేశమైంది. హరియాణాలో వివిధ నియోజకవర్గాల్లో వచ్చిన పలు ఫిర్యాదులను ఈసీకి కాంగ్రెస్ నేతలు విన్నవించారు. ముఖ్యంగా కొన్ని ఈవీఎంలు 90శాతం బ్యాటరీతో ఉండగా..

మిగతా 2లో

ముందడుగు
శుక్రవారం, 11-10-2024, హైదరాబాద్

# ముగిసిన రతన్ టాటా అంత్యక్రియలు



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించింది. కేంద్రం తరపున హోంశాఖ మంత్రి అమిత్ షా అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు రతన్ టాటా భౌతిక కాయాన్ని ముంబైలోని ఎన్సీపీఏ గ్రౌండ్ నుంచి అంతిమయాత్రగా తీసుకెళ్లారు. వ్యాపార, రాజకీయ, సినీ ప్రముఖులు, అభిమానులూ అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఏపీ నుంచి సీఎం చంద్రబాబు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

రతన్ టాటా మృతికి సంతాపం వ్యక్తం చేసేందుకు వేల మంది ప్రజలు ఎన్సీపీఏకి తరలివచ్చారు. లాన్‌లో రతన్ టాటాకు తమ తుది నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వ తరపున హోంశాఖ మంత్రి అమిత్ షా, పారిశ్రామిక యోధుడికి ఎన్సీపీఏ దగ్గర తుది నివాళులు అర్పించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకచైర్‌పర్సన్ నీతా అంబానీ ముంబైలో రతన్ టాటాకు నివాళులు అర్పించారు. రతన్ టాటా స్మారకార్థం మహారాష్ట్ర ప్రభుత్వం గురువారం రోజును సంతాప దినంగా ప్రకటించింది అని ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది.

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు నోటీసులు

## తదుపరి విచారణ ఈనెల 23కు వాయిదా



ముందడుగు క్రైం:

సినీ నటుడు నాగార్జున తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్యసమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

# హరియాణా ఈవీఎంలపై అనుమానాలున్నాయ్

(మొదటి పేజీ తరువాయి)

మరికొన్ని 60 నుంచి 70శాతం ఉండటాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వ్యత్యాసాలున్నాయని అనుమానం వ్యక్తం చేస్తూ.. వీటిపై దర్యాప్తు చేపట్టాలని కోరుతూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ బృందం ఫిర్యాదు పత్రాలు అందజేసింది. తాము పేర్కొన్న అంశాలను పరిశీలిస్తామని ఈసీ హామీ ఇచ్చినట్లు హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడ్డా మీడియాతో పేర్కొన్నారు.

# కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా

## గౌరవాన్ని,ప్రతిష్ఠను దెబ్బతీసారని వ్యాఖ్యలు

ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఆయన తరఫు న్యాయవాది ఉమామహేశ్వర్‌రావు దీనికి సంబంధించిన పిటిషన్ దాఖలు చేశారు. బిఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, సత్యవతి రాథోడ్, తుల ఉమ, దాసోజు శ్రవణ్‌ను సాక్షులుగా పేర్కొన్నారు.

ఇటీవల కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ సినీరంగంలోని పలువురిని ప్రస్తావిస్తూ కేటీఆర్‌పై ఆరోపణలు చేశారు. కొండా సురేఖపై ఇప్పటికే ప్రముఖ సినీనటుడు నాగార్జున క్రిమినల్ పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

# టెన్నిస్ దిగ్గజం రఫెల్ నాదల్ రిటైర్మెంట్

## డేవిస్ కప్ ఫైనల్ తర్వాత వీడ్కోలు అని ప్రకటన

ముందడుగు క్రీడలు:

ప్రపంచ టెన్నిస్ దిగ్గజ ఆటగాడు రఫెల్ నాదల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. నవంబర్‌లో జరగనున్న డేవిస్ కప్ ఫైనల్ తర్వాత ఆటకు వీడ్కోలు పలుకుతానని ప్రకటించాడు. నేను ప్రొఫెషనల్ టెన్నిస్‌నుంచి రిటైర్ అవుతున్నాను. గత రెండేళ్లు కఠినంగా గడిచాయి. ఈ నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం పట్టింది. కానీ, జీవితంలో ప్రతిదానికీ ప్రారంభం, ముగింపు అనేది ఉంటుంది" అని నాదల్ పేర్కొన్నాడు. కొంత కాలంగా గాయాలతో సతమతమవుతున్న ఈ టెన్నిస్ దిగ్గజం గత నెలలో జరిగిన లేవర్ కప్ నుంచి తప్పుకొన్నాడు. 38 ఏళ్ల నాదల్ చివరగా పారిస్ ఒలింపిక్స్‌లో ఆడాడు. సింగిల్స్‌లో రెండో రౌండ్లోనే జకోవిచ్ చేతిలో ఓడాడు. డబుల్స్‌లో అల్కరాస్‌తో కలిసి క్వార్టర్స్ వరకూ వెళ్లాడు. 'క్లే కోర్టు' రారాజుగా వెలుగొందిన నాదల్ 1986 జూన్ 3న స్పెయిన్‌లో జన్మించాడు. 2001లో అంతర్జాతీయ టెన్నిస్‌లోకి ప్రవేశించాడు. మరో నాలుగు సంవత్సరాలకే తొలి టైటిల్ (2005ఫ్రెంచ్ ఓపెన్)ను తన ఖాతాలో వేసుకొని ఒక్కసారిగా క్రీడాలోకాన్ని తనవైపు చూసేట్లు చేశాడు. ఈ స్పెయిన్ బుల్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 22 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు సాధించాడు. ఇందులో 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ ఉండటం విశేషం. ఎర్ర మట్టి రారాజు నాదల్ ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. జ్వెరెవ్ (జర్మనీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. రొలాండ్‌గారోస్‌లో సోదర్లింగ్, జకోవిచ్ తర్వాత రఫాను ఓడించింది జ్వెరెవ్ మాత్రమే. చివరిగా 2022లో రఫా ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గాడు.



ముందడుగు
శుక్రవారం, 11-10-2024, హైదరాబాద్

# మీరు వెంటనే ఏపికి వెళ్లిపొండి

## 11 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ఆదేశాలు




**ముందడుగు జాతీయం:**

గతంలో ఏపీ విభజన సందర్భంగా అఖిల భారత సర్వీసు అధికారులను వారి స్థానికత, ఇతర అంశాల ఆధారంగా ఇరు రాష్ట్రాలకూ కేంద్రం కేటాయించింది. అయితే దీనికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వాల కోరిక మేరకు ఓ 11 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మాత్రం తెలంగాణకు వెళ్లారు. అప్పట్లో కేంద్రం ఉత్తర్వులకు భిన్నంగా వీరు తెలంగాణకు వెళ్లడంతో క్యాట్ తో పాటు కోర్టుల్లోనూ కేసులు నడుస్తున్నాయి. అదే సమయంలో కేంద్రం తాజాగా వీరిని ఏపీకి వెళ్లిపోవాలని తాజాగా ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ క్యాడర్ కు కేటాయించినా తెలంగాణ క్యాడర్ ఎంచుకుని వెళ్లిపోయిన 11 మంది ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు ఆ తర్వాత తమ సొంత కారణాలతో క్యాట్, కోర్టుల్ని ఆశ్రయించారు.

తాము కోరుకున్న క్యాడర్ మాత్రమే ఇవ్వాలని వాదిస్తున్నారు. ఇందులో సీనియర్ ఐఏఎస్ అధికారులు కాటా ఆమ్రపాలి, రోనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, ఐపీఎస్ లు అంజనీ కుమార్, అభిషేక్ మహంతి, అభిలాష్ ఉన్నారు. వీరందరినీ తక్షణం ఏపీలో జాయిన్ అయ్యేలా చూడాలని డీవోపీటీ రెండు రాష్ట్రాల సీఎస్‌లకు ఉత్తర్వులు జారీ చేసింది.




# ఏడాదికి రెండు కోట్ల మంది ప్రయాణం

## సికింద్రాబాద్ ఆదాయం పరంగా నాలుగో స్థానం

## రికార్డు సృష్టించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

**ముందడుగు రైల్వేశాఖ:**

భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు అత్యాధునికత సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, తనను తాను మార్చుకుంటూ ముందుకు పయనిస్తోంది. ఈ క్రమంలోనే ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఉన్న అన్ని రైల్వేస్టేషన్లను విమానాశ్రయాల తరహాలో ఆధునికీకరిస్తున్నారు. అందులో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ కూడా ఉంది. దేశవ్యాప్తంగా రైళ్లను నడుపుతున్న ఈ స్టేషన్‌ నుంచి ఏడాదికి రెండుకోట్ల మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు.

### థానే నుంచి 94 కోట్ల మంది

202324 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సికింద్రాబాద్ స్టేషన్ ఆదాయం పరంగా నాలుగో స్థానంలో నిలిచి సంచలనం సృష్టించింది. మొదటి మూడు స్థానాల్లో న్యూఢిల్లీ, హౌరా, చెన్నై సెంట్రల్ నిలిచాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భారతీయ రైల్వేకు రూ. 1276 కోట్లను సంపాదించి పెట్టింది. అలాగే ప్రయాణికుల పరంగా ముంబయిలోని థానే రైల్వేస్టేషన్ మొదటి స్థానంలో నిలిచింది. గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 94 కోట్ల మంది ప్రయాణికులు ఈ స్టేషన్ నుంచి ప్రయాణించారు. ప్రతిరోజు ఈ స్టేషన్ కిక్కిరిసి ఉంటుంది.




### ఆదాయం పెరగనున్న విజయవాడ

దక్షిణ మధ్య రైల్వేలో ఎన్ఎస్ జీ 1 హోదా కలిగిన స్టేషన్లు రెండు ఉన్నాయి. అవి సికింద్రాబాద్, విజయవాడ. ఏడాదికి రూ.500 కోట్ల ఆదాయాన్ని దాటిన స్టేషన్లు ఈ జాబితాలో నిలుస్తాయి. దేశవ్యాప్తంగా ఈ హోదా కలిగిన స్టేషన్లు 28 ఉన్నాయి. భవిష్యత్తులో విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆదాయం పెరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే అంచనా వేస్తోంది. దీనికి కారణం ఏపీ రాజధాని అమరావతి. అమరావతికి కొత్తగా రైల్వే లైను వేయడం, ఈ లైనును విజయవాడ, గుంటూరుకు అనుసంధానం చేస్తుండటంతో ప్రయాణికుల సంఖ్య పెరిగి మరింత ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.

## వాస్తవిక వినోద కంటెంట్‌ను ఆవిష్కరించిన

# వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ

**ముందడుగు హైదరాబాద్:**



వాస్తవిక, జీవనశైలి వినోదాన్ని అందించడంలో అగ్రగామిగా ఉన్న వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ, స్ట్రీమింగ్ మరియు లీనియర్ ఛానెల్‌ల కోసం, భారతీయ ఒరిజినల్‌లకు చక్కని ప్రాధాన్యత ఇచ్చేలా తన కంటెంట్ స్లేట్‌ను ప్రకటించింది. డిస్కవరీ ఛానెల్, యానిమల్ ప్లానెట్ మరియు టీఎల్‌సీతో సహా డిస్కవరీ+ వ్యాప్తంగా ప్రోగ్రామింగ్‌ను గణనీయంగా మెరుగుపరచాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి, వాస్తవిక, జీవనశైలి క్లస్టర్ లీనియర్ ఛానెళ్లు, డిస్కవరీ+ వ్యాప్తంగా 3,000 గంటల తాజా కంటెంట్‌ను అందుబాటులో ఉంచుతోంది. వీక్షకులను ఆకర్షిస్తూ, ఆకట్టుకునేలా ఈ కంటెంట్‌ను రూపొందించారు. చరిత్ర మరియు అన్వేషణను అభిమానించే వారి కోసం, డిస్కవరీ+ మరియు డిస్కవరీ ఛానెల్ త్వరలో మిస్టరీ హంటర్‌ను ఆవిష్కరించనుంది. ఇది ప్రతిభావంతుడైన రణ్‌విజయ్ సింఘా హోస్ట్ చేశారు. ఇది గత రహస్యాలను పరిశోధిస్తుంది. కంటెంట్ లైనప్‌లో హాస్య, బాలీవుడ్ మరియు క్రికెట్‌కు చెందిన ప్రముఖ వ్యక్తులు కార్తిక్ ఆర్యన్, శిఖర్ ధావన్, మునవర్ ఫరూకీ మరియు శ్రియా శరణ్ తదితరులు ఉన్నారు. స్టార్ వర్సెస్ ఫుడ్ సర్వైవల్ సీజన్ 2 అనే సీక్వెల్‌లో చెఫ్ రణవీర్ బ్రార్ వ్యాఖ్యాతగా తిరిగి వచ్చారు.

ముందడుగు
శుక్రవారం, 11-10-2024, హైదరాబాద్

## 2024 అక్టోబర్ 15న ప్రారంభం కానున్న

# హ్యూందాయ్ మోటర్




ముందడుగు హైదరాబాద్:

హ్యూందాయ్ మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను **2024** అక్టోబర్ **15**, మంగళవారం నాడు ప్రారంభించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ దానికి ఒక పని రోజు ముందున, **2024** అక్టోబర్ **14** సోమవారం నాడు ఉంటుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ **2024** అక్టోబర్ **17**, గురువారంగా ఉంటుంది. క్రిసిల్ నివేదిక ప్రకారం సివై**2023**లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న హ్యూందాయ్ మోటర్ గ్రూప్‌లో హ్యూందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉంది.

ఐపీవోకి సంబంధించి ఒక్కో షేరుకు ధర శ్రేణి రూ. **1,865** నుంచి రూ. **1,960** వరకు ఉంటుంది. కనీసం **7** ఈక్విటీ షేర్లకు, ఆ తర్వాత **7** ఈక్విటీ షేర్ల గుణిజాల్లో బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది.

కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# భారతదేశపు మొదటి ప్యాసింజర్ ఈవీగా మారిన ఏంజీ విండ్సర్

ముందడుగు హైదరాబాద్:



గురువారం, అక్టోబర్ **3, 2024**న ఉదయం **7:30** గంటలకు బుక్కింగ్స్ ప్రారంభమైన నిముషాలలోనే భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియూవీ, ఎంజీ విండ్సర్ ఈవీకి కస్టమర్ల నుండి అనూహ్యమైన ప్రతిస్పందన లభించింది. **24** గంటల లోగా, కంపెనీ **15,176** బుక్కింగ్స్ సంపాదించింది, అలాంటి విజయం సాధించిన ఎంజి విండ్సర్ ను భారతదేశపు **1**వ ప్యాసింజర్ ఈవిగా చేసింది. ఈ సాధించిన విజయం భారతదేశపు మార్కెట్ లో ఫోర్‌వీలర్ ఈవీల కోసం పెరుగుతున్న డిమాండ్ ను మరియు ఎలక్ట్రిక్ సంచారం వైపుగా మార్పును సూచిస్తోంది.

సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా దీని గురించి వ్యాఖ్యానిస్తూ ఇలా అన్నారు, “ఎంజి విండ్సర్ ను మన స్ఫూర్తిగా స్వీకరించిన మరియు కేవలం ఒక రోజులోనే **15,176** బుక్కింగ్స్ మైలురాయికి చేరుకోవడానికి కారణమైన కస్టమర్లకు మేము ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.



# రతన్ టాటా ఆస్తుల విలువ రూ.33.7 లక్షల కోట్లు

## ఆదాయంలో 66శాతం సేవా కార్యక్రమాలకే..

## టాటా గ్రూప్‌లోని అన్ని కంపెనీలు టాటా ట్రస్ట్ కిందికే

ముందడుగు జాతీయం:

దేశంలో పేరుగాంచిన వ్యాపారవేత్త.. ప్రపంచం మెచ్చిన మానవాతావాది. ఎందరో వ్యాపార దిగ్గజాలకు మార్గదర్శకుడు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే వ్యక్తిత్వం. విద్య.. వైద్య రంగాలకు భారీగా విరాళాలు ఇచ్చిన వ్యక్తి. కరోనా సమయంలో ఏకంగా రూ **1500** కోట్లు విరాళంగా అందించారు. అటువంటి రతన్ టాటా ఇక లేరు. వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతిగా ఉన్న ఆయన ప్రస్తుత ఆస్తుల విలువ ఎంత..ఇప్పుడు ఆ ఆస్తులకు వారుసులు ఎవరు.

### రతన్ టాటా ఆస్తులు

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా ఇక లేరు. దేశంలో రతన్ టాటా తరువాత వ్యాపారాలు ప్రారంభించిన ఎందరో ప్రముఖుల వద్ద లక్షల కోట్ల లావా దేవీలు చేస్తున్నట్లు చూస్తూ ఉంటాం. కానీ, రతన్ టాటా ఆస్తుల లెక్కలు చూస్తూ ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. ప్రస్తుతం టాటా గ్రూప్ కింద **29** లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. ఈ **29** కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్‌ను పరిశీలిస్తే ఆగస్టు **20, 2024** నాటికి దాదాపు **403** బిలియన్ డాలర్లుగా (దాదాపు రూ. **33.7** లక్షల కోట్లు) ఉంది. ఇంత భారీ సామ్రాజ్యాన్ని విస్తరించిన రతన్ టాటా మాత్రం ఎప్పుడూ నిరాడంబరంగానే ఉండేవారు. వ్యాపారం.. సేవా రంగాల్లో ఖ్యాతి గడించిన రతన్ టాటా ఆస్తుల లెక్కలు మాత్రం ఆశ్చర్యకరంగానే ఉంటాయి.

### 66 శాతం ఆదాయం సేవకే

ఐఐఎఫ్ఎల్ వెల్త్ హురున్ ఇండియా రిచ్ లిస్ట్ **2022** ప్రకారం ఆయన మొత్తం నికర విలువ కేవలం రూ. **3,800** కోట్లు. ఏడాది క్రితం అంటే **2021**లో ఆయన మొత్తం సంపద రూ.**3,500** కోట్లు మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన మొత్తం ఆస్తులు కంపెనీ మొత్తం ఆస్తుల్లో **0.50** శాతం కూడా లేదు. టాటా గ్రూప్ మార్కెట్ క్యాప్ ప్రకారం చూస్తే రతన్ టాటా సంపద ఏమీ లేదు. అయితే సంస్థ ఆదాయం మొత్తంలో **66** శాతాన్ని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తుంది. రతన్ టాటా తన కంపెనీల ఆదాయాలను స్వయంగా తీసుకోకుండా ట్రస్ట్ ద్వారా దేశం, తన ప్రజల కోసం ఖర్చు చేస్తారు. టాటా గ్రూప్‌లోని అన్ని కంపెనీలు టాటా ట్రస్ట్ కిందకు వస్తాయి, దీని హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్.

### రతన్ టాటా వారసులు

రతన్ టాటాకు వివాహం కాలేదు. ఆయనకు వారసులు ఎవరనేది ఇప్పుడు చర్చగా మారింది. రతన్ టాటా తండ్రి రెండో భార్య సంతానం నోయెల్ టాటా. ప్రస్తుతం ఆయనే రతన్ టాటా ఆస్తులు చెందే అవకాశం కనిపిస్తోంది. నోయెల్ టాటాకు ముగ్గురు సంతానం. నోయెల్ కుమార్తె మాయా టాటా ప్రస్తుతం టాటా మెడికల్ ట్రస్టు బోర్డులో పని చేస్తున్నారు. మాయా తల్లి దివంగత టాటా గ్రూపు ఛైర్మన్ సైరస్ మిస్త్రీ సోదరి. దివంగత బిలియనీజర్ పల్లోంజీ మిస్త్రీ కుమార్తె. రతన్ టాటా అంత్యక్రియలను మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తోంది. రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

ముందడుగు
శుక్రవారం,
11-10-2024,
హైదరాబాద్










# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

ముందడుగు తెలంగాణ: తెలంగాణ పల్లెల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పల్లె నుంచి పట్నం వరకు ప్రతి వాడ పూలవనంగా మారింది. మహిళలు, యువతులు, చిన్నారుల ఉయ్యాల పాటలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి నెలకొన్నది. ఈ నెల 2న ఎంగిలిపూలతో మొదలైన బతుకమ్మ సంబురాలు.. సద్దులతో ముగిశాయి. పూలనే పూజించే పండుగలో రాష్ట్రంలోని ఆడపడుచులు.. చిన్నా పెద్ద తేడా లేకుండా పాల్గొన్నారు. గునుగు, తంగేడు, తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం గ్రామ, వార్డు కూడళ్లలోకి తీసుకొచ్చి ఉయ్యాల పాటలు పాడారు. పిల్లలు ఆటపాటలతో సందడి, సందడిగా మారింది.



